


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

## గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 14 జనవరి 2026 పేజీలు 11

















# మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో పర్యటించిన ఎమ్మెల్యే





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్ బీ నగర్ మన్సూరాబాద్ డివిజన్ లో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ కాలనీ, వీరన్నగుట్ట కాలనీవాసుల కోరిక మేరకు అసోసియేషన్, బస్తిలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గతంలో ఇట్టి సహారా ఎస్టేట్స్, వీరన్నగుట్ట నందు కొన్ని రోజుల క్రితం కుక్కలు మహిళలు, చిన్నారుల కరచిన నేపథ్యంలో దానికి సంబంధించిన వెటర్నటి అధికారులను సమావేశానికి పిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వెటర్నరీ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే పదిహేను రోజుల్లో సహారా, వీరన్నగుట్ట పరిసర ప్రాంతాల్లో రోడ్డు మీద తిరిగే విధి కుక్కలను పట్టుకొని పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చేయాలని ఆదేశించారు. అలాగే జంతు ప్రేమికులకు కూడా ఒక విజ్ఞప్తి చేశారు. ఇంట్లో మిగిలిన తినుబండారాలు, అన్నం తదితర వస్తువులు తమ, తమ కాలనీల నందు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ఒక నిర్దిష్టమైన స్థలం ఎంపిక చేసుకోవాలని అన్నారు. లేదా చెత్త బండి వారికి వేయాలని కోరారు. ప్రస్తుతం ఫతుళ్ళగూడ జంతు కేంద్రం నందు దాదాపు 650 కుక్కలకు ప్రతిరోజు భోజనం పెడుతూ సంరక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ చేసిన కుక్కలను దూర అడవుల్లో వదలాలని అధికారులను కోరారు. అనంతరం ఎల్.బి.నగర్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జంతు సంరక్షణ చట్టం ప్రకారం ఎక్కడ కుక్కలను పట్టుకుంటామో మళ్ళీ తిరిగి ఆపరేషన్ చేసి అక్కడే వదలాలని చట్టం ఉందని అన్నారు. దూర ప్రాంతాల్లో వదిలే హక్కు లేదని అన్నారు. వెటర్నరీ సిబ్బందిని పెంచి కుక్కలను పట్టుకొని వాటికి రేబిస్ రాకుండా ఇంజెక్షన్ చేస్తామని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కుక్కకాటు బారిన ఏ ఒక్కరు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, కోసనం ధనలక్ష్మి, యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, రుద్ర యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, అనిల్ కుమార్, కెకెఎల్ గౌడ్, వెంకన్న, పారంద నర్సింగ్, సురేష్ కాలనీవాసులు జానీ, ప్రభాకర్, ఓబి సింగ్, నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, నర్సింహాయాదవ్, శ్రీనివాస్, ఎల్లస్వామి, రవి, కృష్ణ, సత్తయ్య,వెంకట్ రావు, పలు సర్కిళ్ల వెటర్నరీ అధికారులు రవిచంద్ర, యాదగిరి, అగ్నివేశ్, చుట్టుపక్కల కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలు - హస్త కళలను ఆదరిద్దాం

### దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం

### ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు - హస్త కళలను ఆదరించడం ద్వారా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు ఆకాంక్షించారు. అందానికి, దర్పానికి నెలవైన చేనేత వస్త్రాలకు నేటికి ఆదరణ తగ్గలేదని వారు పేర్కొన్నారు. మణికొండ షిరిడి సాయినగర్ కాలనీలోని సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా కు కాలనీల వాసులచేత మంచి స్పందన వస్తుందని వారు తెలిపారు. సుందర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల్ కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర అందమైన వస్తువులు వినియోగదారులకు అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు. మరి కొద్ది రోజులు మాత్రమే అందుబాటులో ఉండే ఎగ్జిబిషన్‌ను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని మేళా నిర్వాహకులు అక్బర్ అలీ, గంగాధర్‌లు విజ్ఞప్తి చేశారు.



# జనప్రియ హోమ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతలకుంట జనప్రియ హోమ్స్ కాలనీ సంక్షేమ సంఘం కాలనీ అధ్యక్షులు సోమ పవన్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా మాజీ కౌన్సిలర్, కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ పాలకమండలి మాజీ చైర్మన్ పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ హాజరయ్యారు. కాలనీ మహిళలు ముగ్గుల పోటీలలో ఉత్సాహంగా పాల్గొని రంగు రంగుల ముగ్గులను వేసి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం విజేతలకు ఈశ్వరమ్మ యాదవ్, శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ ఫౌండర్ చైర్మన్ పి.వి. నరసింహారావు చేతుల మీదుగా నగదు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సోమ పవన్‌కుమార్ గుప్తా, సురేంద్ర, విఠల్‌రావు, వినయ్‌కుమార్, వెంకటనవీన్, వనజారెడ్డి, వెంకటేశ్వర్‌రావు, వెంకట్‌రావు, కులకర్ణి, సాంబశివరావు, నిర్వాహకులు పల్లవి, భావన, శాంతశ్రీ, సుధా, దీప్తిరెడ్డి, సత్యవతి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సినీ దర్శకుడు కేబీ తిలక్ శతజయంతి!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీదర్శకులు, నిర్మాత కేబీతిలక్ శతజయంతి ని త్యాగరాయగానసభలో నిర్వహించారు. డా.పాలకుర్తి మధుసూదన్‌రావు (పూర్వ డైరెక్టర్, దూరదర్శన్)ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.డా.త్రిపురనేని రాజారావు, యస్‌వీరామారావు-అతిథులుగా పాల్గొన్నారు. వైయస్‌రామకృష్ణ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి నిర్వహించారు.రాధాకృష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను మార్యద పూర్వకంగా కలిసిన యాదవ జెఏసి చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహేశ్వరం మండల కేంద్రంలో కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను, డిసిసిబి మాజీ డైరెక్టర్ పోతర్ల అంజయ్య యాదవ్‌ను యాద వ జెఏసి చైర్మన్ డాక్టర్. దాసరి అజయ్ కుమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సామాజిక, ఆర్ధిక, రాజకీయ రంగాలలో బిసిలు, ముఖ్యంగా యాదవుల పాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యాదవ జెఏసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్, మీడియాకన్వీనర్ ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### జనప్రియ కాలనీలోని శ్రీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర ఆలయంలో కన్నుల పండువగా శ్రీ గోదారంగనాధుల కళ్యాణం విశేషంగా హాజరైన భక్తులు - అన్న ప్రసాద వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని చింతల్‌కుంట జనప్రియ హోమ్ కాలనీలోని శ్రీ గోదాపద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీ గోదా రంగనాధుల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవం అశేష భక్త జనుల సమక్షంలో కనుల పండువగా నిర్వహించారు. కాలనీల వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం విశేషంగా హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి ఫౌండర్ చైర్మన్ పి.వి.నరసింహారావు, ట్రస్టు మెంబర్లు మహేషబాబు, నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్‌బాబులతో పాటు సాంబశివరావు, శేషగిరిరావు, శాంతశ్రీ, విజయలక్ష్మి, సత్యవతి, సోమ పవన్‌కుమార్ గుప్తా, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్లలో వాడుకకు పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను నిర్లక్ష్యంగా పారవేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందజేయాలి : పురంధర్ రెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలో ఈ--వేస్ట్ నియంత్రణ దిశగా మరో కీలక అడుగు పడింది. ఆల్విన్ కాలనీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు రామకృష్ణ వీధిలో పాడైపోయిన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులను ఉచితంగా సేకరించేందుకు మున్సిపల్ శాఖ డీసీఎం వాహనాన్ని ఏర్పాటు చేసింది. కాలనీలో పేరుకుపోతున్న పాత ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సక్రమంగా తొలగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేశారు.

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాలనీవాసుల నుంచి విశేష స్పందన లభించింది. ఇంటింటా పాడైపోయిన టీవీలు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్లు, మిక్సీలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులను మున్సిపల్ డీసీఎం వాహనానికి అందజేశారు. అలాగే కాలనీవాసులు శ్రీధర్ రావు, సూర్యనారాయణ, సునీత, సునీల్ పటేల్, కిషోర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాత ఎలక్ట్రానిక్ వస్తువులను అప్పగించారు. ఈ సందర్భంగా పురెందర్ రెడ్డి మాట్లాడుతూ---ఇళ్లలో వాడుకకు పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులను నిర్లక్ష్యంగా పారవేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందజేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రజలను కోరారు. కాలనీలో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వాటి పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. మున్సిపల్ యంత్రాంగం, కాలనీ సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే పరిశుభ్రమైన పరిసరాలు సాధ్యమవుతాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది కుమార్, రమేష్, రవీందర్ నాయక్, స్వాతి, వెంకటమ్మ, శ్రీనివాస్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ మన సంస్కృతి, కుటుంబ విలువలకు ప్రతీకగా నిలుస్తుంది : బండి రమేష్

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు తమ ప్రతిభను చాటగా, విజేతలుగా నిలిచిన వారికి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను బండి రమేష్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---సంక్రాంతి పండుగ మన సంస్కృతి, కుటుంబ విలువలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు మహిళల సృజనాత్మకతను వెలికి తీస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్ ముదిరాజ్, కే. అశోక్ ముదిరాజ్, హమీద్ భాయ్, కసాయి రాజు, కుమార్,




మధు, జ్యోతి, రజని, శాంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీవాసుల నుంచి విశేష స్పందన లభించడంతో కార్యక్రమం పండుగ వాతావరణంలో ఉత్సాహంగా ముగిసింది.

## రంగస్థల నటుడు జీసీ రెడ్డికి ఘన సత్కారం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః రంగస్థల నటుడు జీసీరెడ్డిని ఘనంగా సత్కరించారు. శివాని ఆర్ట్స్అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బి.పరమేశ్వర్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని త్యాగరాయగానసభలో ఈ కార్యక్రమం జరిగింది. నెల్లుట్ల ఫౌండేషన్ అధ్యక్షులు నెల్లుట్ల రవీందర్‌రావు ,యిమ్మానేని శివన్నారాయణ(ప్రధానకార్యదర్శి) సౌజన్యంతో జనగామ గౌతమ్ మోడల్ స్కూల్(కరస్పాండెంట్ మోతె సురేంర్ రెడ్డి) విద్యార్థులచే బాలభారతం, సంగీతవిభావరి,విద్యార్థుల కూచిపూడి నృత్యం, శాస్త్రీయ గానం నిర్వహించారు.శివాని ఆర్ట్స్ ప్రతినిధులు–డా.బాబా అర్చన, మన్నెసర్వేశ్వరరావు,గూడ రామకృష్ణ, బీజేపీ నేత దొంతి శిల్పారెడ్డి ,అరికట్ల వెంకటేష్, బంగారు పెద్ద వెంకటయ్య,జిసి రెడ్డి,జేఎస్‌వీ శివప్రసాద్,నెల్లుట్ల రవీందర్‌రావు బీజేపీ నేత దొంతి వెంకటరమణ అతిథులుగా పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యార్థి అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండ్లగూడ అయ్యప్ప కాలనీకి చెందిన బానోతు శ్రావణ్ అనే విద్యార్థి తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు. ఈనెల 8వ తేదీన ఇంటి నుండి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల, బంధువుల వద్ద తారా తీసిన ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి మోతిలాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నా మని పోలీసులు తెలిపారు.

## గాయత్రినగర్ వాసికి ముఖ్యమంత్రి సహాయ నిధి

### బాధిత కుటుంబానికి ఎల్.ఓ.సి చెక్కు అందజేసిన మనోజ్ గౌరిశెట్టి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం సాహెబ్‌నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ ఫేజ్ – 4 కాలనీకి చెందిన సురేష్ భాబు తీవ్రమైన హృద్రోగ వ్యాధితో బాధపడుతుండగా వారి ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండడంతో కుటుంబ సభ్యులు సాహెబ్‌నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మనోజ్ గౌరిశెట్టి సహాయంతో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ని సంప్రదించారు. స్పందించిన ఎమ్మెల్యే ఆపరేషన్‌కు కావాల్సిన ఖర్చుల వివరాలను సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసేందుకు సహాయం అందించారు. అనంతరం సురే ష్‌బాబుకు కు 2 లక్షల రూపాయల విలువైన ఎల్. ఓ. సి చెక్కు మంజూరయింది. అట్టి చెక్కును ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సూచన మేరకు గౌరిశెట్టి మనోజ్‌కుమార్ బాధితుని తండ్రి నాగేశ్వర్‌రావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి రవికిరణ్, సీనియర్ సిటిజన్ రామలింగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## ఘనంగా కూరెళ్ల వేములయ్యగౌడ్ పుట్టిన రోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు, శ్రేయోభిలాషులు

### శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కొలిశెట్టి సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖిల భారత గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, జెఎసి కో చైర్మన్ కూరెళ్ల వేములయ్యగౌడ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు శుభాకాంలు తెలిపారు. చింతల్‌కుంటలో జరిగిన కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమర్, వరుణ్ డెవలపర్స్ సిఎండి డా. రమేష్ నాయుడు పాల్గొని వేములయ్యకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు కూరెళ్ల వేములయ్యగౌడ్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఈ సందర్భంగా కొలిశెట్టి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు.

## గృహజ్యోతి లబ్ధిదారులకు ఆజ్ఞాపత్రాల పంపిణీ - ద్వారంపూడి నాగిరెడ్డి



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలలో ఒకటైన గృహజ్యోతి పథకం మధ్య, దిగువ తరగతి కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు ఆజ్ఞాపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ద్వారంపూడి నాగిరెడ్డి మాట్లాడుతూ---మధ్య దిగువ తరగతి ప్రజలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

గృహజ్యోతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి లబ్ధిదారుల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు దరిమిశెట్టి తులసి, సలోమి, రాహుల్, బాలాజీ, బెల్ట్ శ్రీను, మౌలాలి, కరాటే రవి, ఓబుల్ రెడ్డి, కరెంటు రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు నాగార్జున, దశరథ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాలనీవాసులు, గృహజ్యోతి లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చిన్ననాటి నుంచే విద్యార్థులకు మన పండుగల ప్రాముఖ్యతను తెలియజేయాలి : నరేంద్ర ఆచార్య



కూకట్ పల్లి మేజర్ న్యూస్,ఫిరోజ్‌గూడలోని సదాశివ స్కూల్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సంక్రాంతి పండుగ సంబరాలను సంప్రదాయ వైభవంగా నిర్వహించారు. పల్లె వాతావరణాన్ని తలపించేలా ఏర్పాటు చేసిన ఆకృతులు, విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులు, హరిదాసుల వేషధారణలో చిన్నారుల సందడి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాండూరి నరేందర్ ఆచార్య హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, చిన్ననాటి నుంచే విద్యార్థులకు మన పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, పల్లె జీవనశైలిని ప్రతిబింబించే ఏర్పాట్లు తల్లిదండ్రులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ విలువలను విద్యా కార్యక్రమాలతో మేళవిస్తూ నిర్వహించిన ఈ సంక్రాంతి వేడుకలు అందరిలో ఉత్సాహాన్ని నింపాయి.

## క్యాలెండర్ ఆవిష్కరణ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి, టి.నాగరాజు, ఏ.విజయ్‌కుమార్‌రెడ్డి, కొమ్ము విజయ్, అశోక్‌రెడ్డి, ,రాజన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గౌందళి సమాజ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అరికెపూడి గాంధీ, గోపిశెట్టి నిరంజన్





కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: గౌందళి సమాజ్ అభివృద్ధి దిశగా కుల సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గౌందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గౌందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. వివేకానంద నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ క్యాలెండర్‌ను ఆవిష్కరించగా, అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఖైరతాబాద్‌లోని తన కార్యాలయంలో సంఘం సభ్యుల సమక్షంలో క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ---సమాజ పురోగతికి ఐక్యత, పరస్పర సహకారం ఎంతో కీలకమని, కుల సంఘాలు కలిసిమెలిసి పనిచేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గౌందళి సమాజ్ విద్యా, సామాజిక, సంక్షేమ రంగాల్లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ---గౌందళి సమాజ్ అభివృద్ధి కోసం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే నిరంతరం చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. విద్య, సంక్షేమం, సామాజిక ఐక్యత దిశగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సతీష్, తరుణ్, ప్రీతం, దత్తు రావు, టి. గురు, జి. సిద్దు, కే. పండరీ, కే. పవన్‌తో పాటు గౌందళి సమాజ్ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 17న చౌమొహల్లా ప్యాలెస్‌లో అనితా సింఘ్వి గజల్ కచేరి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13 : తెలంగాణ ప్రభుత్వ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ సాయంత్రం ఆరున్నర గంటలకు చౌమొహల్లా ప్యాలెస్ లో అంతర్జాతీయ గజల్ గాయని అనితా సింఘ్వి సూఫీ గజల్ కచేరి నిర్వహిస్తున్నట్లు అకాడమీ అధ్యక్షురాలు, ప్రముఖ నాట్య గురు ప్రొఫెసర్ డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో ఆయా వివరాలు వెల్లడించారు. కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొంటారని వివరించారు. గ్వాలియర్ ఘరానా గజల్ గాయనిగా భారత దేశంతో పాటు యూరప్, అమెరికా దేశాల్లో ప్రసిద్ధి చెందిన అనిత భర్త ప్రముఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి. నక్ష-ఎ-నూర్ ఆల్బమ్ తో గజల్ రంగంలో అరంగేట్రం చేసిన అనిత ఆ తరువాత కచేరిల్లోనూ తనదైన ప్రతిభను చాటుకున్నారు. ఆమె విడుదల చేసిన సూఫీ ఆల్బమ్స్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందాయి. తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో వైవిధ్య ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నదని, అందులో భాగంగా దక్కని సంస్కృతిని ప్రతిబింబించేలా అనిత గజల్ సూఫీ సాయంత్రం ఒక మధురమైన సంగీత సాయంత్రం గా మలుస్తున్నట్లు డాక్టర్ అలేఖ్య పుంజాల తెలిపారు.

# మూసాపేట్ సర్కిల్‌లో ఈ-వేస్ట్ సేకరణకు ప్రత్యేక కార్యక్రమం



మూసాపేట్ మేజర్ న్యూస్: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని మూసాపేట్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ సేవా ఇస్లావత్ పిలుపునిచ్చారు. మూసాపేట సర్కిల్ పరిధిలో మున్సిపల్ పారిశుద్ధ్యంపై చేపట్టిన మెగా స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సోమ, మంగళవారాల్లో ఈ-వేస్ట్ (పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు) సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూసాపేట వార్డ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ఈ-వేస్ట్ సేకరణ శిబిరాన్ని ఉప కమిషనర్ సేవా ఇస్లావత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---ఇళ్లలో ఉపయోగం లేని, పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ఇంట్లోనే నిల్వ చేసుకోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని శాస్త్రీయ పద్ధతిలో సేకరించి రీసైక్లింగ్‌కు పంపేందుకు జీహెచ్ఎంసీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ నెల 12, 13 తేదీల్లో కాలనీల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఈ-వేస్ట్‌ను సేకరిస్తామని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు రీసోర్స్ పర్సన్ల ద్వారా సమావేశాలు, స్వచ్ఛ ఆటోల ద్వారా మైక్ ప్రచారం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. సేకరించిన ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్ చేయడం ద్వారా పర్యావరణానికి ఎలాంటి హానీ కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ (ఎస్‌డబ్ల్యూఎం) శంకర్, శానిటరీ సూపర్‌వైజర్ నిరంజన్ రావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ మురళి, జవాన్ యాదగిరి, ఎస్ఎఫ్ఏలు సుభాష్, సంజీవ్ కుమార్, వీరస్వామి, రాంకీ సర్కిల్ ఇన్‌చార్జ్ అరుణ్ ప్రసాద్, కోఆర్డినేటర్ శ్రీకాంత్ రెడ్డి, ఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇళ్లలో వెలుగులు నింపుతున్న గృహజ్యోతి : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

### గృహజ్యోతి పథకం లబ్ధిదారులకు గ్రీటింగ్ కార్డులు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గృహజ్యోతి పథకం పేదల ఇళ్లలో వెలుగులు నింపుతుందని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత కరెంటు లబ్ధిదారులకు అందజేసిన గ్రీటింగ్ కార్డులను మంగళవారం ఆయన ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని బీజెఆర్ నగర్ లో ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం, అర్హులైన పేదలకు 200 యూనిట్ ల వరకూ ఉచిత కరెంట్ సరఫరా చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పంపించిన గ్రీటింగ్ కార్డ్ లను లబ్ధిదారులకు అందజేసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ గోపాల్, ఎలక్ట్రికల్ సిబ్బంది రెడ్యానాయక్, రాజిరెడ్డి, మల్లయ్య, నాయ కులు బాబు, కాలనీవాసులు సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# నేడు అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ప్రసిద్ధి చెందిన స్వయంభూ శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో ధనుర్మాసోత్సవములలో భాగంగా ఉపాలయమైన శ్రీ కోదండ రామాలయములో వేంచేసి యున్న శ్రీ గోదా రంగనాయక స్వామి వార్ల కళ్యాణోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో లావణ్య ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ధర్మకర్తలు అర్చకులు సూచనల మేరకు దేవస్థానమునకు అరటి కొమ్మలు, మామిడాకులు, కొబ్బరి మట్టలు, పూలతో అలంకరణ చేసి, సుందరమైన కళ్యాణ వేదికతో పాటుగా, కళ్యాణోత్సవమునకు హాజరగు భక్తుల సౌకర్యార్థము పందిర్లు, ఉచిత ప్రసాదము, మంచినీరు ఏర్పాటుతో పాటు, కళ్యాణోత్సవ రుసుము చెల్లించిన దాతలకు, శ్రీ స్వామి వారి ప్రసాదములు, శేష వస్త్రములు అందించుటకు ఏర్పాట్లు చేయడం జరిగింది. సాధారణ ప్రజలు కూడా కళ్యాణమును తిలకించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగినది.

# హనుమాన్ నగర్‌లో పతంగులు పంపిణీ

### సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలి : పోతుల వినోద్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండగను ఆనందంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ అన్నారు. సంక్రాంతి సందర్భంగా మంగళవారం మౌలాలి 186 డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరసింహ ముదిరాజ్ ఆధ్వర్యంలో హనుమాన్ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజఅబశ్రీశ్రీరై పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే ప్రతి ఒక్కరికి ఎంతో ఇష్టమన్నారు. ముఖ్యంగా పతంగులు ఎగుర వేయటాన్ని చిన్న పెద్ద ఎంతో ఇష్టపడుతుంటారన్నారు. ఇటీవల ప్రాణాంతకరంగా మారిన చైనా మంజా వినియోగానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు భాగ్యారాణి, సీని యర్ నాయకుడు మల్లేష్, హరీష్, నవీన్, దినేష్, భరత్, రమేష్, కాలనీవాసులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేస్ ఎంపీ కాలనీ కల్చరల్ సెంటర్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఎంపీ కాలనీ కల్చరల్ సెంటర్ లో మంగళవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి. కల్చరల్ సెంటర్ ఆవరణలో జరిగిన ఈ వేడుకలను కల్చరల్ సెంటర్ ప్రెసిడెంట్ పెద్ది రెడ్డి, జనరల్ సెక్రటరీ రాగిడి లక్షా?మరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడకల్లో కాలనీలోని మహిళలు యువత పతంగులు ఎగరవేస్తూ సందడిగా గడిపారు. ప్రత్యేకంగా నిర్వహించిన రంగవల్లుల పోటీలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముచ్చటైన ముగ్గులు వేసిన కాలనీవాసులకు కల్చరల్ సెంటర్ నిర్వాహకులు బహుమతులు అందజేశారు. గంగిరెద్దుల విన్యాసాలు, సంక్రాంతి పిండి వంటల తో కల్చరల్ సెంటర్ ఆవరణ లో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంటర్టైన్మెంట్ కన్వీనర్ పి. సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలోపేతంపై గడ్డపోతారం మున్సిపాలిటీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్: రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీని మరింత బలోపేతం చేసే లక్ష్యంతో గడ్డపోతారం మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. శంభీపూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గడ్డపోతారం మున్సిపల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పటాన్‌చెరువు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ---మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పూర్తిగా సర్వే ఆధారంగా, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే కేటాయిస్తామని స్పష్టం చేశారు. పార్టీ నియమాలు, క్రమశిక్షణను ప్రతి కార్యకర్త తప్పనిసరిగా పాటిస్తూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటీవల పార్టీ గుర్తు లేకుండా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఘనమైన మద్దతు ఇచ్చారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి అత్యధిక సంఖ్యలో సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చాటుతోందని వారు తెలిపారు. అదే క్రమంలో పార్టీ కార్యకర్తలు శక్తివంచన లేకుండా సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా నడిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్‌తో పాటు మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

## హైదర్ నగర్ డివిజన్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన దామోదర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్: హైదర్ నగర్ డివిజన్ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల సందర్భంగా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలను అందించే భోగి, కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి, సాంప్రదాయ వైభవాన్ని చాటే కనుమ పండుగలను ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల జీవితాల్లో ఈ పండుగలు కొత్త వెలుగులు నింపాలని దామోదర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగంతో పాటు ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగాల్లో తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్వేచ్ఛ, సౌభాగ్యాలతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవిస్తూ, తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే పతంగులు ఎగరవేసే సమయంలో పిల్లలు, యువత తగిన జాగ్రత్తలు తీసుకుని పండుగను సురక్షితంగా జరుపుకోవాలని సూచించారు.

## సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి - సంప్రదాయాలకు ప్రతీక... వడ్డేపల్లి రాజేశ్వర్ రావు



మూసాపేట్ మేజర్ న్యూస్: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మూసాపేట్ డివిజన్‌లో బీజేపీ నాయకులు భూమండల జీవన్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మూసాపేట్ చిత్తరమ్మ ఆలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి జీవన్ ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు పతంగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన భారతీయ సంస్కృతి--సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పతంగుల పండుగ ద్వారా పిల్లల్లో ఆనందం, ఉత్సాహం వెల్లివిరుస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సోదరభావం, ఐక్యతను మరింత బలపరుస్తాయని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, ఆనందంగా పెరిగి దేశానికి, సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ జిల్లా ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్‌తో పాటు బాలాజీ నగర్, మూసాపేట్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గాంధీనగర్ డివిజన్‌లో బీజేపీ ముగ్గుల పోటీ!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్‌లోని శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయంలో సంక్రాంతి ముగ్గుల పోటీ జరిగింది. కార్పొరేటర్ ఏ.పావని వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. జి.భారత్(సికింద్రాబాద్ మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు), బండారు విజయలక్ష్మి(రాష్ట్ర బీజేపీ కార్యదర్శి),ఏ.వినయ్‌కుమార్(సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్), రమేశ్‌రామ్, నాగేశ్వర్‌రెడ్డి, పూసరాజు(ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు) పాల్గొన్నారు. లోకేశ్వరి(ప్రథమ, సబర్మతి నగర్, రూ.3వేలు), అనూష(ద్వితీయ, చిక్కడపల్లి, రూ.2వేలు), దుర్గా(అశోక్‌నగర్, తృతీయ,రూ.1000)-బహుమతులను గె లుచుకున్నారు. బీజేపీ ప్రతినిధులు-లక్ష్మి, మంగమ్మ, సంయుక్తరాణి, పూర్ణ, అనూష, రత్నసాయి, మద్దూరి శివాజీ, ఆనంద్‌రావు, సాయికుమార్, జ్ఞానేశ్వర్,రఘు యాదవ్, శేషి ..తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకంతో తెలంగాణ ఆడబిడ్డల ఇళ్లలో వెలుగులు - భూపతిరెడ్డి



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గృహజ్యోతి పథకాన్ని అమలు చేసి తెలంగాణ ఆడబిడ్డలకు ఆసరాగా నిలిచిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తోందని మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 295వ డివిజన్ బౌరంపేట్‌లో గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రభుత్వం తరపున వచ్చిన గ్రీటింగ్స్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ---దేశంలోనే ఎక్కడా లేని విధంగా గృహ వినియోగ విద్యుత్‌కు అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు జీరో బిల్లు అమలు చేస్తూ గృహజ్యోతి పథకం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నదని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గృహజ్యోతి పథకం కింద సుమారు 1,25,000 కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయని తెలిపారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ బృహత్తర పథకాన్ని అమలు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ లబ్ధిదారులు, రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

గృహజ్యోతి పథకం కింద ఇప్పటివరకు లబ్ధిదారుల తరపున రాష్ట్ర ప్రభుత్వం రూ.3,593 కోట్లను విద్యుత్ సంస్థలకు చెల్లించిందని వెల్లడించారు. అలాగే రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా భరోసా కల్పిస్తూ 2024లో 97,893, 2025లో 1,00,267 నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. గృహజ్యోతి పథకం ద్వారా ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో ప్రతి నెల సుమారు 52 లక్షల కుటుంబాలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ లభిస్తోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిద్దిల యాదిరెడ్డి, నర్సారెడ్డి తేజ రెడ్డి (ఎన్‌టీఆర్), విద్యుత్ శాఖ అధికారులు డీఈ శ్రీనివాస్ గౌడ్, ఏడీఈ ప్రేమ్ కుమార్, ఏఈ సాయి కిరణ్, లైన్మెన్ శివకుమార్‌తో పాటు సీనియర్ నాయకులు నర్సారెడ్డి బాల్ రెడ్డి, ఆర్కెల విజయ్ గౌడ్, జిల్లా ఫిషర్‌మెన్ అధ్యక్షుడు పోచి మహేష్, దుండిగల్ మున్సిపాలిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతకింది సురేష్, ఆంజనేయ వర్మ, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బి. చిరంజీవి, జిత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాముఖ్యత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాముఖ్యతను కల్పించాలని, అవసరమైన పక్షంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్ స్టేషన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికార యంత్రాంగం మంగళవారం సికింద్రాబాద శాసనసభ్యులు పద్మారావు గౌడ్ తో మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో సమావేశమైంది. సూపరింటెండింగ్ ఇంజినీర్ గోపయ్య నేతృత్వంలో డివిజనల్ ఇంజనీర్ బ్రహ్మానందం, ఏడిఈలు మహేష్ కుమార్, దుర్గా ప్రసాద్, సెక్షన్ ఇంజనీరింగ్ అధికారులు శ్రీకాంత్, కృష్ణ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పంపిన సందేశం, శుభాకాంక్షలను ఎస్.ఈ. గోపయ్య తదితరులు పద్మారావు గౌడ్ కు అందించారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ కార్యకలాపాలను విస్తరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

## 'వివేకానంద స్ఫూర్తి' అవార్డులు ప్రదానం!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కే.మురళీమోహన్ రాజు ఆధ్వర్యంలో శ్రీస్వామి వివేకానందస్వామి జయంతి వేడుకలు త్యాగరాయగానసభలో జరిగాయి. ఈ సందర్భంఆ స్వామిపై కవిసమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పలురంగాలకు చెందిన ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న కవలును సత్కరించారు. ఉమ్మడి ఏపీ కారాగాల శాఖ డైరెక్టర్ జనరల్ డా.సీ.యస్.గోపీనాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివేకానంద స్ఫూర్తి అవార్డు గ్రహీతలు వీరే-ఉన్నం వెంకటేశ్వర్లు,కే.భాస్కర్, ఎస్.రామచంద్రరావు, ఆలియా భాను, డా.వై.శ్రీనివాసబాబు, డా.ఆమంచ అంజయ్య, దుబ్బాభాస్కర్, అనురుద్రారెడ్డి, ఎంఎస్‌కే షా, బత్తిని నరసింహులు గౌడ్,ఎండీ శ్రీనివాస్‌లు- పురస్కారాలను అందుకున్నారు.

## ప్రతి నియోజకవర్గానికి ఒక జర్నలిస్టుకు కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వాలి -సత్యం గౌడ్ డిమాండ్

### ప్రతి సమస్యని మొదటగా గుర్తించేది జర్నలిస్టులే తీర్చేది జర్నలిస్టులే

### జర్నలిస్టుల సూచనలతోనే అధికారులు, ప్రజాప్రతినిధులు విధులు నిర్వహిస్తున్నారు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హైదరాబాద్ రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ సారి జర్నలిస్టులకు అన్ని నియోజకవర్గాల్లో ఒక డివిజన్ కు కార్పొరేటర్ గా సముచిత అవకాశాలు కల్పించాలి అని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు సత్యంగౌడ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాకు తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో, అభివృద్ధి చేయడంలో ఒక జర్నలిస్టుకు తెలిసినట్లు మరి ఎవరికి తెలియదని, ప్రాంతీయ సమస్యలను ప్రభుత్వాల ముందుకు తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వారిని రాజకీయంగా ప్రోత్సహించడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని సత్యంగౌడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ నియోజకవర్గాలలో ప్రజలతో నిత్యం మమేకమై ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించగల సామర్థ్యం కలిగి ఉన్నారని, యూనిఫామ్ లేకుండా జీతాలు లేకున్నా నిస్వార్థంగా ప్రజాసేవ చేసే జర్నలిస్ట్ లకు రాజకీయ అవకాశాలు కల్పిస్తే ప్రజలకు మరిన్ని సేవలందించగలరని, ఇప్పటివరకు కొన్ని నియోజకవర్గాలకే పరిమితమైన అవకాశాలు ఈ సారి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు అవకాశం ఇవ్వాలని రాజకీయ పార్టీలు ఆ దిశగా ఆలోచించాలని, దీనివల్ల రాజకీయాల్లో అభివృద్ధి, పారదర్శకత పెరుగుతాయని జర్నలిస్ట్ సంఘాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయని సత్యంగౌడ్ అన్నారు. ఈ అంశంపై రాజకీయ పార్టీల అధిష్టానాలు ఎలా స్పందిస్తాయో, జర్నలిస్టులకు వాస్తవంగా ఎలాంటి అవకాశాలు కల్పిస్తారో వేచి చూడాల్సి ఉంది. అయితే ఈ డిమాండ్ మాత్రం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుందనే చెప్పాలి.

# భారతదేశం గర్వించదగ్గ గొప్ప వక్తి స్వామి వివేకానంద




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13 : భారతదేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మిక వేత్త వివేకానంద అని మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల రావు అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు సందర్భంగా మెగాసిటీ నవకళా వేదిక, మదర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందించిన వారికి "స్వామి వివేకానంద విశిష్ట పురస్కారాలు - 2026" ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేణుగోపాల చారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గురువు రామకృష్ణ పరమహంస ఆశయాలను ప్రపంచవ్యాప్తం చేయడానికి వివేకానంద "రామకృష్ణ మిషనును స్థాపించారని పేర్కొన్నారు. వివేకానంద గొప్ప సామాజిక సంస్కర్త అని ఆయనను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన పేరిట ప్రముఖులకు పురస్కారాలను అందజేయడం సంతోషదాయకమన్నారు. సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు డివిల్ పాండు, సిహెచ్ రఘురాం, ప్రముఖ సామాజిక వేత్త కంజర్ల ఈశ్వర చారి, డాక్టర్ ఆనంద మూర్తి , సంస్థ అధ్యక్షుడు అంకేనపల్లి మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ నాట్య గురువు అర్చన శిష్య బృందం ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## పండుగ సీజన్ కోసం సెట్ చేసిన ధోతీలు, షర్టులతో కల్చర్ క్లబ్‌లో కొత్త కలెక్షన్లను ప్రవేశపెట్టిన రామ్‌రాజ్ కాటన్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రామ్‌రాజ్ కాటన్, భారతదేశం నంబర్ 1 సాంప్రదాయ, ఎత్నిక్ దుస్తుల బ్రాండ్, పొంగల్ మరియు సంక్రాంతి పండుగ సీజన్‌కు ముందుగా తన కొత్త కల్చర్ క్లబ్ మ్యాచింగ్ ధోతీలు , షర్టుల కొత్త శ్రేణులను ప్రవేశపెట్టింది. ఈ శ్రేణి రాస్ప్‌బెర్రీ, చెర్రీ రెడ్, రిచ్ బ్లూ, గోల్డెన్ ఎల్లో, జంగిల్ గ్రీన్, పెస్టో వంటి రంగుల్లో అందుబాటులో ఉన్న ధోతి-షర్ట్ సెట్‌లను అందిస్తుంది. చిన్న పిల్లల కోసం కూడా ప్రత్యేక డిజైన్ల ధోతీలు, షర్టులు అందుబాటులో ఉన్నాయి, పండుగ దుస్తుల ఎంపికను సులభతరం చేస్తూ కుటుంబానికి సరైన స్టైల్ అందిస్తుంది. ఈ సేకరణలో మ్యాచింగ్ ధోతి , షర్ట్ సెట్లు, మ్యాచింగ్ ధోతి , ప్రింటెడ్ షర్ట్ సెట్లు, కాటన్ షర్ట్ , టిష్యూ ధోతి సెట్లు, సిల్క్ లుక్ షర్ట్, ష్యూ ధోతి సెట్లు ఉన్నాయి. ఇవి కాన్సెప్ట్ వేర్, కుటుంబ సమావేశాలు, ఫంక్షన్లు, ఎత్నిక్ దినోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పండుగ సందర్భాలకు సరైనవి. 100 శాతం కాటన్, కాటన్ బ్లెండ్స్ మరియు కాటన్-రిచ్ ఫాబ్రిక్స్‌తో రూపొందించబడిన ఈ శ్రేణి, క్లాసిక్ సాలిడ్ మరియు ప్రింటెడ్ షర్టులను సున్నితంగా నేసిన ధోతీలతో మిళితం చేస్తుంది. సాంప్రదాయాన్ని పునర్జీవింపజేస్తూ, పండుగ రోజంతా ఆకర్షణీయంగా, సౌకర్యవంతంగా ఉండే దుస్తులను అందిస్తుంది. కలెక్షన్ గురించి మాట్లాడుతూ, మిస్టర్ కె.ఆర్ నాగరాజన్, ది కల్చర్‌ప్రెనర్, వ్యవస్థాపకుడు, ఛైర్మన్, రామరాజ్ కాటన్ ఇలా అన్నారు,"పొంగల్, సంక్రాంతి మన సంస్కృతి, కుటుంబ సంప్రదాయాలతో నిండి ఉన్న పండుగలు. కల్చర్ క్లబ్ మ్యాచింగ్ సెట్లతో, రామ్‌రాజ్ కాటన్ విశ్వసించే నాణ్యమైన బట్టలు మరియు శైలులకు అనుగుణంగా సాంప్రదాయ దుస్తులను సులభంగా, సౌకర్యవంతంగా మార్చడమే మా ఉద్దేశం. ఆచారాలు, వేడుకలు మరియు రోజువారీ పండుగ క్షణాలకు సరిపోయే సమన్వయమైన పండుగ దుస్తులను అందించడానికి మేము కృషి చేస్తున్నాము." ఈ పొంగల్ మరియు సంక్రాంతి సేకరణ ప్రీమియం పండుగ లుక్ అందించడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. కల్చర్ క్లబ్ మ్యాచింగ్ సెట్లు అన్ని రామ్‌రాజ్ కాటన్ షోరూమ్‌లలో, ప్రముఖ దుకాణాలలో, మరియు అన్ని ప్రధాన ఆన్లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉన్నాయి.

# ఘనంగా మాయావతి పుట్టినరోజు వేడుకలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి 70వ జన్మదినం వేడుకలను ఎల్బీనగర్ బీఎస్పీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ వల్లటి రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్నగర్లో ఈనెల 15వ తేదీన పార్టీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సభకు భారీగా కార్యకర్తలు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జి బండారు రవి కుమార్ ముదిరాజ్, జిల్లా జనరల్ సెక్రటరీ నితిన్ కిషోర్, జిల్లా కార్యదర్శి గ్యార మల్లేష్, జిల్లా మహిళ కన్వీనర్ కంబాలపల్లి శాంత,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యంజాల ప్రహ్లాద్ బీఎస్పీ ఎల్బీ నగర్ ఇంచార్జ్ లు మంత్రి జగన్, సాయిరాం కృష్ణ ముదిరాజ్, అధ్యక్షులు సంపత్, సెక్రటరీ కుమార్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ లు కృష్ణ ప్రసాద్, మహేందర్, అధ్యక్షులు గుండె శ్రీనివాస్, బివిఎఫ్ కన్వీనర్ అజయ్ కుమార్, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కేతావత్ బహుగుణ నాయక్, అధ్యక్షులు లట్పీ రాజు, ప్రధాన కార్యదర్శి సురేందర్, సీనియర్ నాయకులు చిత్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం పేదలకు వరం

### షేక్ జాన్ బీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరెంట్ పథకంలో భాగంగా గృహజ్యోతి పథకం పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు షేక్ జాన్ బీ అన్నారు. మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావు ఆదేశాలు మేరకు మంగళవారం ఆమె, మౌలాలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క గృహజ్యోతి లబ్ధిదారులకు అంద చేసిన నూతన సంవ త్సరం, సంక్రాంతి శుభా కాంక్షలు (గ్రీటింగ్స్) ను ఇంటింటికి వెళ్ళి పంపి ణీ చేశారు. ఈ సందర్భంగా జాన్ బీ మాట్లా డుతూ, సంక్షేమం అనేది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గృహ జ్యోతి పథకం విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. 200ల యూనిట్ వరకు వినియో గదారుల బిల్లును ప్రభుత్వం భరిం చి, విద్యుత్ శాఖకు చెల్లిస్తోందని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, రూ 500 లకే గ్యాస్ సిలిం డర్ పథకం అమలు చేస్తుందని జాన్ బీ అన్నారు.

# త్వరలోనే పనులు ప్రారంభిస్తాం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సరోజినీ ఎంక్లేవ్ కాలనీలో మంజూరైన చిరు రోడ్ల నిర్మాణం పనులను త్వరలోనే ప్రారంభిస్తామని స్థానిక కార్పొరేటర్ కళ్యాణ్ నవజీవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరై స్థానిక సమస్యలపై ఆరా తీశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన వంతుగా సూచిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు శ్యాం ప్రసాద్, ప్రవీణ్, రవీందర్, వెంకటేష్, జాఖీర్, రామ రావు, గోపాల్, లక్ష్మణ్, బీజేవైఎం ప్రెసిడెంట్ అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన




హయత్ నగర్, మేజర్ న్యూస్: "అరైవ్ -అలైవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆర్టిసి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో అధికారులు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏసీ పి, ఎల్ బి నగర్ ట్రాఫిక్ అధికారులు, కామినేని ఆసుపత్రి వైద్యులు పాల్గొన్నారు.



## కటికరెడ్డి కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ వారిచే బిఎన్‌రెడ్డినగర్‌లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసంక్రాంతి సంబరాలలో భాగంగా కటికరెడ్డి కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ప్రథమంగా ఎస్‌కెడినగర్ కాలనీ లోని శ్రీశ్రీ లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్ ముఖ ద్వారం దగ్గర మెగా ముగ్గుల పోటీల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి సతీమణి, జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ దేవిరెడ్డి కమలాసుధీర్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఉత్సాహంతో రంగు రంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు. దాదాపు 3 వందల మంది పాల్గొన్న ఈ మెగా ముగ్గుల పోటీలో ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి విజేతకు 10 వేల రూపాయలు, రెండవ విజేతకు 5 వేల రూపాయలు, 3వ విజేతకు 3 వేల రూపాయలు, మరో 25 మందికి వేయి రూపాయల చొప్పున నగ దు పురస్కారం మా ట్రస్ట్ తరపున అందజేసినట్లు ట్రస్ట్ నిర్వాహకులు,



బిఆర్ఎస్ పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రె డ్డి తెలిపారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు కన్సోలేషన్ బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు. సంప్రదాయాలు ఉట్టి పడేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన



డివిజన్ పరిధిలోని ప్రతి మహిళకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్బీనగర్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, సీనియర్ నాయకురాలు విజయలక్ష్మి, పద్మ, వర్దని, నాగమణిరెడ్డి, వరలక్ష్మి, శ్వేతారెడ్డి, మేరీ, వాణి, సక్కుబాయి, రూబిక, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు మునగాల రాఘవేందర్‌రావు, నాయకులు కొంగర నరేష్, ఎస్‌కెడినగర్ కాలనీ గౌరవాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, బిఎన్‌రెడ్డినగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గుర్రం రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాధిపతులు వెంకటాద్రి స్వాముల వారికి కౌలె జగన్నాథం శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి 12 వ మఠాధిపతులుగా నియమితులైన శ్రీ వెంకటాద్రి స్వాముల వారికి అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర కమిటి మహిళా కమిటి, మండల కమిటి, జిల్లా కమిటి ప్రతినిధులు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మందాకిని దేవికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం

### చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీకి చెందిన యలమంచిలి మందాకిని దేవికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ (జవీ=ఖీ--చాజ) ద్వారా మంజూరైన రూ 5,00,000/- ఆర్థిక సహాయ పత్రాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆపన్న హస్తం లా నిలుస్తోందని, ప్రజాక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి నేనీ చంద్రకాంత్ రావు, శర్మ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలే లక్ష్యం: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్‌లోని బాపునగర్, గోపినగర్, ప్రశాంతినగర్ ప్రాంతాల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ బిల్లులపై ఆదా అయ్యే మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షల వినతి పత్రాలు స్థానికులకు అందజేశారు.ప్రాంతాల్లో నెలకొన్న లో-వోల్టేజ్ సమస్యలు, లూజ్ వైర్లు, అధిక విద్యుత్ బిల్లులు వంటి సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు. అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సైబరాబాద్‌లో "అరైవ్ అలైమ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్








గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "అరైవ్ అలైమ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ ను ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిం చారు.ఈ క్యాంపెయిన్ జనవరి 13 నుంచి 24 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగనుంది. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.మాదాపూర్ లోని మైండ్‌స్పేస్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. మీరు సురక్షితంగా ఇంటికి చేరితే మీ కుటుంబం సంతోషంగా ఉంటుందని, అదే "అరైవ్ అలైమ ముఖ్య ఉద్దేశమని గుర్తు చేశారు. ఎక్కువగా మానవ తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ను ధరించడం, వేగ పరిమితులను పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు.



## వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎస్ఎన్‌డీపీ ఫేజ్--2లో భాగంగా రూ.79 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న నాలాల విస్తరణ పనులు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలవనున్నాయి అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో పటేల్ చెరువు అలుగు నుంచి గంగారం చెరువు వరకు రూ.18 కోట్ల 92 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆర్‌సీసీ బాక్స్ డ్రెయిన్, నాల విస్తరణ పనులను సోమవారం సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, వర్షాకాలానికి ముందు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### చిర్రా రవీందర్ యాదవ్



మియాపూర్,మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి నిదర్శనం అన్నారు. సొంత గ్రామాలపై మమకారానికి సంక్రాంతి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాలు, పంటల పచ్చదనంతో సంక్రాంతి శోభను సంతరించుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా సంతోషం వెల్లు విరవాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నాను అన్నారు. తెలుగుదనాన్ని ప్రపంచానికి చాటిన ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. సంప్రదాయ విలువలు కాపాడుతూౌ ప్రజలంతా ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ కోరారు.

## రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన



రాయదుర్గం,మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన ప్రతిష్టాత్మక "అరైవ్--అలైమ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్‌లో భాగంగా, సోమవారం గోపన్‌పల్లి పరిధిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ ట్రాఫిక్ చంద్రశేఖర్ రెడ్డి, గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఏఎంవీఐ శ్రీముఖి, ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నివాసితులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించి, సురక్షిత డ్రైవింగ్ పాటించాలని సూచించారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

# పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దేవాలయాలు వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం ఆయన, సఫిల్ గూడ లోని విజయ దుర్గ కట్టమైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఇటీవల ఈ దేవాలయంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మల విసర్జన చేసి అపవిత్రం చేయడంతో ఈ దుశ్చర్యను ఆయన ఖండించారు.ఈ సంద ర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లా డుతూ…ఇటీవల కాలంలో హిందూ దేవాల యాలపై దాడులు పెరిగి పోతున్నాయని ఇటువంటివి పునరావృతం కాకుండా ఇకనైనా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం స్పందించి భద్రతపర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘసేవ కులు మండలి రాధకృష్ణ యాదవ్, కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి , మాజీవైస్ ఛైర్మన్ ఎం.బాల్ లింగం, నాయకులు జీడిబాలచందర్ గౌడ్, వాసంశెట్టి శ్రీనివాస్, దొమ్మాటి సంతోష్ కుమార్, మేకల మోహన్ యాదవ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కరిస్తా



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (టి జి పి వో ఏ ) రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను బంజారా హిల్స్ క్యాంప్ ఆఫీస్ లో మంగళ వారం కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.104 ఎఫ్ డి హెచ్ ఎస్ లో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు పెండింగ్ లో ఉన్న 10 నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలి. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు ద్వారా పరీక్షలు వ్రాసిన ఫార్మసీ ఆఫీసర్స్ కు వెంటనే ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ రిలీజ్ చేసి అర్హులైన 732 ఫార్మసీ ఆఫీసర్స్ కు నియామక ఉత్తర్వులు ఇవ్వాలి. ప్రతీ పి హెచ్ సి లో అదనంగా ఇద్దరు ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టు లు ఇవ్వాలి. ఫార్మసీ ఆక్ట్ 1948,సెక్షన్ 42 ప్రకారం ప్రతీ పల్లె మరియు భస్తీ ధవా ఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్స్ ను నియమించాలి.ప్రతీ పి హెచ్ సి లో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యల పై స్పందించిన మంత్రి 104 ఖీణనూ లో పని చేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ కు ఏప్రిల్ 2025 నుండి డిసెంబర్ 2025 వరకు 9 నెలలు పెండింగ్ లో ఉన్న వేతనాలు ప్రిన్సిపల్ సెక్రటరీ తో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ జాలిగామ అశోక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి ఉదయ్ ప్రసాద్, శ్రీమతి పద్మజ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ. వి.శ్రీహరి,జనరల్ సెక్రెటరీ యస్ ఆనంద్ కుమార్, కె. కళ్యాణ్, రాధిక, అలేఖ్య, అర్చన, భాను ప్రియ, గోదావరి, ఏ. దీపిక, స్రవంతి, కావ్య, భవాని, అనిత, మానస, వెంకట రమణ ,104ఖీణనూ నాయకులు శివ కుమార్, శ్రవణ్ కుమార్, వేణు, నారాయణ, రవి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిధానీలో ప్రపంచ హిందీ దినోత్సవం

## హాస్య--వ్యంగ్య కవి సమ్మేళనం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి:రక్షణ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధీనంలోని ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థ మిశ్ర ధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) లో 12 జనవరి 2026 న ప్రపంచ హిందీ దినోత్సవం--2026 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అధికార భాష అమలు కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి మిధాని ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. ఎస్. వి. ఎస్. నారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్దేశకురాలు (ఆర్థిక) కె. మధుబాల తమ హాజరుతో కార్యక్రమానికి శోభను చేకూర్చారు.ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన హాస్య--వ్యంగ్య కవి సమ్మేళనంలో, ప్రసిద్ధ హిందీ కవులు డా. ఋషభ్దేవ్ శర్మ,వేణుగోపాల్ భట్టడ్, వాహీద్ ఖాద్రీ పాశా తమ శక్తివంతమైన, హాస్యభరితమైన ఆలోచనాత్మక కవితలతో ప్రేక్షకులను అలరించారు.హిందీ భాష యొక్క జీవంత ఉత్సాహంతో మార్మోగింది.అధ్యక్ష ప్రసంగంలో డా. ఎస్. వి. ఎస్. నారాయణ మూర్తి మాట్లాడుతూ, హిందీ కేవలం సంభాషణ భాష మాత్రమే కాకుండా భారతదేశపు సాంస్కృతిక చైతన్యానికి ప్రతీక అని అన్నారు. హిందీ యొక్క ప్రపంచ వ్యాప్తి, పెరుగుతున్న భాషా ప్రభావం మిధానీలో అధికార భాషగా హిందీ అమలుకు చేపడుతున్న చర్యలపై ఆయన వివరించారు. అన్ని అధికారులు, ఉద్యోగులు తమ దైనందిన అధికారిక పనుల్లో హిందీని మరింత విస్తృతంగా వినియోగించాలని ఆయన కోరారు.తన ప్రసంగంలో డా. ఋషభ్దేవ్ శర్మ ప్రపంచ పటంలో హిందీ స్థానం అనే అంశంపై మాట్లాడుతూ, ఒక భాష యొక్క శక్తిని కేవలం మాట్లాడేవారి సంఖ్య ఆధారంగా మాత్రమే కాకుండా, దాని భౌగోళిక వ్యాప్తి, సాంస్కృతిక ఉనికి మరియు బహు ఖండాల ఆమోదం ఆధారంగా కూడా అంచనా వేయాలని తెలిపారు. నేడు హిందీని తెలుసుకొని, అర్థం చేసుకునే వారి సంఖ్య వంద కోట్లకు మించి ఉందని, ఆసియా, ఆఫ్రికా, యూరప్, అమెరికా మరియు ఆస్ట్రేలియా వరకు హిందీ ఒక శక్తివంతమైన అనుసంధాన భాషగా అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. హిందీ ఇక



భారతదేశానికే పరిమితం కాకుండా, ప్రపంచ భాషా భూగోళంలో ఒక ముఖ్యమైన స్థానం సంపాదించిందని చెప్పారు. డిజిటల్ మాధ్యమాలు, సినిమా, సాహిత్యం మరియు ప్రవాస భారతీయుల కృషి వల్ల హిందీ ప్రపంచ ప్రభావం నిరంతరం పెరుగుతోందని, భవిష్యత్తులో ప్రపంచంలోని ప్రధాన భాషలలో హిందీ కీలక పాత్ర పోషించే సామర్థ్యం ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మిధానీ అధికార భాష గృహ పత్రిక “సంకల్పు యొక్క 31వ సంచిక (11వ ఈ-సంచిక) ను ఆవిష్కరించడంతో పాటు, హిందీ మాసిక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం దీప ప్రజ్వలన, మిధానీ గీతం తో ప్రారంభమై, జాతీయ గీతం ‘వందే మాతరం’ కృతజ్ఞతా ప్రసంగంతో ముగిసింది.స్వాగతం నుండి గృహ పత్రిక ఆవిష్కరణ, కవితా పఠనం మరియు బహుమతి ప్రదానం వరకు మొత్తం కార్యక్రమాన్ని డా. బి. బాలాజీ ఎంతో చాకచక్యంగా నిర్వహించి ప్రేక్షకులను అలరిస్తూ ముందుకు నడిపించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో రత్నకుమారి, జూనియర్ ఎగ్జిక్యూటివ్ (హిందీ), డా. వికాస్ ఆజాద్, సహాయకుడు (అనువాదం), తపాలా విభాగానికి చెందిన ప్రేమ్, శ్రీ జైపాల్ సక్రియంగా సహకరించారు. ఈ కార్యక్రమం మిధానీలో అధికార భాష హిందీ ప్రోత్సాహానికి, సాహిత్య అవగాహనకు సాంస్కృతిక అభివృద్ధికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలిచింది.

## శేరిలింగంపల్లి ప్రజలకు భోగి-సంక్రాంతి-కనుమ శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్: భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతిని ధులు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయ మిత్రులు, అధికారులు, శ్రేయాభిలాషులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య పండుగలను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ---భోగి పండుగ నాడు తెల్లవారుజామునే లేచి భోగిమంటలు వేయడం మన సంప్రదాయమని తెలిపారు. ఆవు పేడతో చేసిన పిడకలు, మామిడి, రావి, మేడి చెట్ల అవశేషాలు, తాటాకులు వంటి వాటితో పాటు ఇంట్లోని పాత వస్తువులను భోగిమంటల్లో వేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. దీనిలోని అంతరార్థం పాత, పనికిరాని ఆలోచనలకు స్వస్తి పలికి, కొత్త మార్గంలో ముందుకు సాగాలనే సందేశమని వివరించారు. దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం ప్రారంభమయ్యే ఈ సందర్భంలో కాలంతో పాటు వచ్చే మార్పులను స్వాగతించాల్సిన అవసరాన్ని భోగి పండుగ మనకు బోధిస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, చక్కటి వాతావరణంలో కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ మరోసారి భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలి

### టిపిటిఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి అదనపు కార్యదర్శి



హైదరాబాద్, మేజర్ న్యూస్: రెండేళ్ల కింద ప్రకటించాల్సిన కరువు భత్యం ఆరునెలల కింద ప్రకటించి సంక్రాంతి సందర్భంగా జీవో ఇవ్వడాన్ని ఆహ్వానిస్తున్నామని టి పి టి ఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, ముత్యాల రవీందర్ అన్నారు. అయితే గత ప్రభుత్వం నియమించిన పీఆర్సీ కమిటీ రిపోర్ట్ తెప్పించుకొని, తమ ప్రభుత్వం ఏర్పడిన 6 నెలల్లో పిఆర్సిని ప్రకటిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం... ఎన్నికల ముగిసి రెండేళ్లు దాటినప్పటికీ ప్రకటించకపోవడంతో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలు ఆందోళన చెందుతున్నారనీ, అందుకే పీఆర్సీ నీ వెంటనే ప్రకటించి, అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే ఐదు డీఏ లు బకాయి ఉండగా పండుగ పూట ఒకే ఒక్క డీఏ ప్రకటించడం అన్యాయమని, మిగతా డీఏ లు అన్ని వెంటనే ప్రకటించి విడుదల చేయాలని, అట్లే ఉపాధ్యాయుల పెండింగ్ జీతాలు, జీపీఎఫ్ బకాయిలు, జీవిత బీమా క్లెయిమ్లు, ఆర్జిత సెలవుల సొమ్ము, నెలల తరబడి పెండింగ్ లోనున్న పెన్షనర్ల పదవీ విరమణ బిల్లులు వెంటనే చెల్లించాలని; అన్ని రకాల ఆర్థిక బిల్లుల చెల్లింపులో అక్రమాలకు తావీయకుండా క్రమ పద్ధతిలో చెల్లించబడేలా చర్యలు తీసుకోవాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి, ముత్యాల రవీందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# యువత వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

- వివేకానంద మాటలు సంకల్ప సాధనకు వజ్రాయుధం
- కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి
- స్వామి వివేకానందుడు స్ఫూర్తిదాత
- బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు
- స్వామి వివేకానంద ఎందరికో ఆదర్శం
- న్యాయమూర్తి నరసింహారెడ్డి





తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: స్వామి వివేకానంద ను యువత ఆదర్శంగా తీసుకుని, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి అన్నారు. జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా తెలుగు జాతీయ సారస్వత పరిషత్, ఆది లీల ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో జరిగిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువకవి సమ్మేళనం, వివేకానంద స్ఫూర్తి అవార్డుల ప్రధానం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాంస్కృతిక బంధువు మాజీ ఎంపీ సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ నేటి యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి ఉండాలని స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తినిచ్చిన మాటలు చెప్పారు నేటి యువత క్షణిక కావేశం తొ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు మరియు సమయాన్ని వృధా చేసుకుంటూ డ్రగ్స్ కు గంజాయికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నార న్నారు. సంకల్పబలం గట్టిగా ఉండి ముందుకు వెళ్లాలి సమయాన్ని సద్వినియోగం చేసుకొని విజయాన్ని ముద్దాడాలని చెబుతూ భారతదేశంలో యువశక్తి క్షీణిస్తుంది వారు అభిప్రాయపడ్డారు. మరో విశిష్ట అతిథి తెలంగాణా భూ స్వాధీన కోర్ట్ న్యాయమూర్తి నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద అడిగినట్లుగా నాకు వందమంది యువతను ఇవ్వండి ఈ దేశాన్ని అభివృద్ధి మార్గంలో పెడతాను అన్నారు బుద్ధిబలంతో పాటు శారీరక బలం దృఢంగా కలిగి ఉంటే దేశ ప్రగతి కి ఇవి సోపానాలు, వివేకానంద మాటలు సంకల్ప సాధనకు వజ్రాయుధమని స్వామి వివేకనందలగాయువ త ఆధ్యాత్మిక తేజస్సు కలిగి ఉండాలని వారు ఉపదేశించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన మాజీ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వ కలాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ యువత వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని అనుకున్న విషయాన్ని వివేకానంద లాగ సాధించి తీరాలని ఆయన అన్నారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ మన తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేశారు సభ మధ్య మధ్యన వివేకానంద సూక్తులు మరియు చలోక్తులతో సభను ఉత్తేజపరిచి దిగ్విజయంగా నడిపించారు, సుమారు 30 మంది యువకులకు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి వివేకానంద స్ఫూర్తి అవార్డులు ప్రదానం చేశారు. సభకు ప్రారంభం మంది కవుల చేత వివేకానంద స్ఫూర్తితో కవి సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా రాందేవ్ ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు, రేఖీ తెరపిస్ట్, ఫ్యామిలీ కౌన్సిలర్, సామాజిక వేత్త లక్ష్మి, జర్నలిస్టు సముద్రాల కిరణ్ లతోపాటు పలువురికి స్వామి వివేకానందుని అవార్డులు అందజేశారు. కార్యక్రమానికి తెలుగు సార్వసత పరిషత్ తెలంగాణ శాఖ ప్రధాన కార్యదర్శి చంద్రహాస్ ఇప్పలపల్లి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో న్యూ ఢిల్లీకి చెందిన ఆది లీల ఫౌండేషన్ చైర్మన్ ఆదినారాయణ, జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తెలంగాణ విభాగపు అధ్యక్షులు కలిదిండి విశ్వనాథరాజు, లక్ష సాధన ఫౌండేషన్ చైర్మన్ ప్రజ్ఞా రాజు, తెలుగు భాషా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు పి. బడేసాబ్, రామకృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.

# భరత్ నగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## ఆకట్టుకున్న ముగ్గుల పోటీ





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతిని పురస్క రించుకొని మల్కాజ్గిరి భరత్ నగర్లో సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ టూల్స్ డిజైనింగ్ ఎం ఎస్ ఎం న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు రంగోలి పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జె ఎస్ ఎస్ బోర్డు మెంబర్ భాష్ప వరలక్ష్మి ఆధ్వర్యంలో, పర్యవేక్షకులు బి.స్వరూపరాణి, వి.మాధురి, లక్ష్మి మహిళలకు ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు "నేలపై విరిసిన రంగుల హరివిల్లు:లి మంగళవారం ఉదయం నుంచే ప్రాంగణం లో మహిళల కోలాహలం సందడిగా మారింది. చుక్కల ముగ్గులు తీరు తీర్పుల రంగవల్లులు, రథం ముగ్గులు, హరిదాసు బసవన్న సంక్రాంతి విశిష్టతను చాటి చెప్పే గొబ్బెమ్మల ముగ్గులతో ప్రాంగణం అంత రంగుల హరివిల్లులను తలపించింది. మహిళలు తమ సృజనాత్మకతకు పదును పెట్టి ప్రకృతి సిద్ధమైన రంగులతో ఆకర్షణీయమైన ముగ్గులను తీర్చిదిద్దారు. స్వయం ఉపాధితో పాటు సాంప్రదాయానికి.. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ మహిళలకు టైలరింగ్, జ్యూట్ బ్యాగులు తయారీలో శిక్షణ ఇచ్చి వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలని, ఇలాంటి పండుగ వేడుకల ద్వారా వారిలో ఉత్సా హాన్ని నింపడం మాకు ఏంతో సంతోషంగా ఉందన్నారు. మన సంస్కృతిని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అందుకే ప్రతి ఏటా ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని నిర్వాహకులు అభినందించారు ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేపిహెచ్‌బిలో ఘనంగా భోగి మంటలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్:కేపిహెచ్బి రమ్యా గ్రౌండ్‌లో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని రేపు ఉదయం భారీ భోగి మంటలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 5 గంటలకు ప్రారంభమవుతుందని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాముని నర్సింహారెడ్డి తెలిపారు. భోగి మంటలు సుమారు 10ఐ10 అడుగుల పరిమాణంలో, 30 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. సంప్రదాయ పద్ధతిలో భోగి పండుగను ఘనంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ ఉత్సాహాన్ని పంచుకోవాలని నిర్వాహకులు కోరారు. భోగి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు భోగి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భోగి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి ముగ్గులతో తెలుగు లోగిళ్లు కళకళలాడుతున్న వేళ, ప్రతి ఒక్కరూ ఈ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు. "దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని మనసారా కోరుకుంటున్నాను. ప్రజల ఆశావహ దృక్పథం తో కూడిన ఆలోచనలు సాకారం కావాలి. అందుకు నేను మీకు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను" అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.

# గాయత్రీనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం గాయత్రీనగర్ డివిజన్‌లో దేవరింటి మస్తాన్‌రెడ్డి కృషితో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా మారిందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ అన్నారు. త్వరలో జరగనున్న జీహెచ్‌ఎంసి ఎన్నికల్లో గాయత్రీనగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్‌లో మస్తాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ నూతన కార్యాలయాన్ని బండి రమేష్ ప్రారంభించారు. బల్దియా ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకులకే అవకాశం ఇస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేరి సతీష్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, మొయినొద్దీన్, నరసింహా యాదవ్, కనకయ్య ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్, జమీల్, సుంకన్న, రేష్మ, కృష్ణమూర్తి, ఆదినారాయణ, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, రామారావు, పవన్ కుమార్, సత్య నారాయణ, యూత్ ప్రెసిడెంట్ కరీం, శర్మ, బొంత రవి, దీపక్, అనిల్ కుమార్, మొయిజ్, జకిర్, సురేందర్‌తో పాటు మహిళా యూత్ కాంగ్రెస్, మైనారిటీ, ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు, గాయత్రీనగర్ ప్రజలు పాల్గొన్నారు.



# కన్నులపండువగా ఎల్లమ్మ బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 13): చేవెళ్ల పట్టణ కేంద్రంలో ప్రతియేటా మకర సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే ఎల్లమ్మ తల్లి బోనాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను తయారు చేసి డప్పుల దరువులు, పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో మహిళలు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, పామెన మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్‌రెడ్డి పలువురు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు, భక్తులు ఉన్నారు.

# హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభం అయిన అంతర్జాతీయ పతంగుల-మిఠాయిల పండుగ సంబరాలు

## పండుగ ఉత్సవాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు-పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలోని పెరేడ్ గ్రౌండ్స్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం అంతర్జాతీయ పతంగుల,మిఠాయిల పండుగ ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభం అయింది. ఈ వేడుకలకు రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు ముఖ్య



అతిథులుగా విచ్చేసి, ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన పతంగుల పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణకోసం ప్రభుత్వం ఇలాంటి ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ దేశాల,రాష్ట్రాలనుంచి తరలివచ్చి ఎగురవేస్తున్న రంగు రంగుల పతంగులు ఆకాశాన్ని ఎంతో మురిపిస్తున్నాయని ఆయన చెప్పారు. తన చిన్న తనంలో పతంగులు ఎగురవేసిన మదుర జ్ఞాపకాలను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తూ తెలంగాణ టూరిజం శాఖ పక్షాన హైదరాబాద్ సాంప్రదాయాలకు,ఆచారాలకు అనుగుణంగా కైట్ ఫెస్టివల్ ,స్వీట్ ఫెస్టివల్ మూడు రోజులపాటు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా



ప్రజలందరికి సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ నగరం ఆతిధ్యానికి ంగా నిలుస్తుందని, కైట్ ఫెస్టివల్‌కి 18 దేశాలనుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లేయర్స్ రావడం జరిగిందని,15 రాష్ట్రాలనుంచి 55 మంది జాతీయ కైట్ ప్లేయర్లు వచ్చారని,కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ సందర్భంగా విభిన్న మైన కైట్స్ ఎగురుతున్నా యని,ప్రతి ఒక్కరూ ఈ ఉత్సవాలను తిలకించి, ఆస్వాదించాలని ఆయన



తెలిపారు. 1200 స్వీట్స్‌తోపాటు 60 స్టాల్స్‌ల్లో తెలంగాణ పిండి వంటలుకూడ ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గచ్చిబౌలిలో హాట్ బెలూన్ కార్యక్ర మం జరుగుతుందని, ప్రజలందరు పాల్గొని,తిలకించాలన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రులు ఇద్దరుకల్సి అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రాష్ట్రాల మిఠాయిల స్టాళ్ళను సందర్శించి, రుచులను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, పర్యాటక



అభివృద్ధి సంస్థ ఎం.డి. క్రాంతి వల్లూరి,భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, హెరిటెజ్ డైరెక్టర్ అర్జున్‌రావు, కైట్ ఫెస్టివల్ కన్సల్టెంట్ పవన్ డి సోలంకి, క్లిక్ ప్రతినిధులు లింబి బెంజిమన్,పరమానంద శర్మ,అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం : ఏసిపి రవికిరణ్ రెడ్డి

## సైబరాబాద్‌లో 'అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని కూకట్ పల్లి ఎసిపి రవికిరణ్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్ణ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ ను సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో గురువారం అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లలో నిర్వహించారు.జనవరి 13 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనున్న ఈ క్యాంపెయిన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కేపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌ఎంటి హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలు సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాయి.ఈ సందర్భంగా ఎసిపి రవికిరణ్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి వాహనదారుడు సురక్షితంగా ఇంటికి చేరడమే 'అరైవ్ అలైవ్ణ క్యాంపెయిన్ యొక్క అసలైన లక్ష్యం. మీ భద్రత మీ కుటుంబాల సంతోషానికి కారణం అవుతుంది" అని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి అలవాట్లు అనేక కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కేపిహెచ్బి సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, వేగ పరిమితులను పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. అనంతరం ట్రాఫిక్ సీఐ జానయ్య మాట్లాడుతూ, ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉన్నప్పటికీ వాటిని పాటించడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని తెలిపారు. చిన్న తప్పిదాలే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.




# అన్ని కులాలను గౌరవించే విధంగా రెడ్డి సేవా సమితి పనిచేయాలి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 13)అన్ని కులాలను గౌరవించే విధంగా రెడ్డి సేవా సమితి పనిచేయాలనిపాలమూరు రెడ్డి సేవా సమితి నాయకులు చెప్పారు. మంగళవారం పట్టణంలో సమితి క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రెడ్డి సేవసమితి అందరికీ అండగా ఉంటూ ఆపద సమయంలో ఆదుకోవాలని, నిరుపేదలైన రెడ్డి కులస్తులకు విద్య, వైద్యంలో ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నారెడ్డి, కొండల్ రెడ్డి, రూపం వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, ప్రతాపరెడ్డి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మారెడ్డి ,భగవాన్ రెడ్డి, జంగారెడ్డి, రఘుపతి రెడ్డి, లోహిత్ రెడ్డి ,నర్సిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భూపతిరెడ్డి,పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఎత్తివేయాలి

### - జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 13) పట్టణ కేంద్రంలో నీ 13 వ వార్డు కమల నగర్ కాలనీలో ఇళ్ల మధ్య ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు ను వెంటనే ఎత్తివేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి డిమాండ్ చేశారు. మంగళవారం డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ జన వాసాల మధ్య మున్సిపాలిటీ అక్రమంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడంతో దుర్వాసన వెదజల్లుతూ ఈగలు, దోమలు విజృంభిస్తున్నాయని, ప్రజలు అనారోగ్య సమస్యలతో సతమత మవుతున్నారని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని కాలనీ వాతావరణం కలుషితమై ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా వాటిల్లుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై కమిషనర్ వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ను తొలగించాలని ఆయన కోరారు. అనంతరం కమిషనర్ శంకర్ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు హరి ప్రసాద్, నరసింహ, విక్రం రెడ్డి, దుర్గయ్య, శ్రీకాంత్ సింగ్, విజయ కృష్ణ, లక్ష్మణ్, దుడ్డు కృష్ణ, రవి రాథోడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# జాగృతి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 13): మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం ఆవరణలో మంగళవారం జాగృతి ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. తెలంగాణ జాగృతి మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ ఎండి ముస్తఫా సహకారంతో ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు. మహిళలు వేసిన రంగవల్లులను న్యాయనిర్ణేతలు పరిశీలించి, విజేతలను ఎంపికచేశారు. ప్రథమ బహుమతిని టి శ్వేత, ద్వితీయ బహుమతిని ఎం మానుష, తృతీయ బహుమతిని సి అనూష, చతుర్ధ బహుమతిని జె సంధ్యలు గెలుచుకున్నారు. విజేతలకు ముస్తఫా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో 5వ వార్డు సభ్యురాలు సునిత జంగయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సఫీల్‌గూడలోని కట్టా మైసమ్మ అమ్మవారి దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సఫీల్‌గూడలోని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంను మంగళవారం గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ సందర్శించి,అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక భక్తులనుద్దేశించి మాట్లాడుతూ నగరంలోని అమ్మవారి ఆలయాలను అపవిత్రం చేస్తున్న వారందరు పిచ్చోళ్లు అని చెప్పి,దేవాలయాన్ని అపవిత్రం చేస్తున్న వారిని పరోక్షంగా రక్షిస్తున్నారని ఆయన ఏద్దేవా చేశారు. గతంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అమ్మవారి విగ్రహాన్ని కాళ్లతో తన్ని ధ్వంసంచేసిన నిందితుడిపట్లకూడా ఏలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని,పోలీసులు ఇకనైనా అమ్మవారి దేవాలయంను అపవిత్రంచేసిన నిందితులకు జైలుకు పంపితే చాలదు,వారికి బెయిల్ రాకుండ కఠిన సెక్షన్లు విధించేవిధంగా స్థానిక పోలీసులు తమవంతు కృషి చేయాలని ఆయన కోరారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం అక్కడి దేవాలయాలమీద,గోవులమీద దాడులు,హత్యలకు పాల్పడితే,కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన గుర్తు చేశారు.

## అరె కటిక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అరె కటిక ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను మంగళవారం బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్‌లోని రాష్ట్ర రవాణా ,బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో సంఘం ప్రతినిధులతోకల్సి లాంఛనంగా నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ అరె కటిక సమాజానికి సంబంధించిన బి.సి. డి గ్రూప్‌నుంచి బి.సి.ఏ గ్రూప్‌లోకి మార్చే అంశంపై తాను పూర్తి సహకారం అందిస్తానని ఆయన తగిన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కె.బి. శశింధర్‌రావు, ప్రధాన కార్యదర్శి కె. శ్యామ్‌సుందర్,ముఖ్య సలహాదారుడు డి. శివకుమార్,ఉపాధ్యక్షులు హెచ్. సతీష్, సంయుక్త కార్యదర్శి పి. నవీన్‌కుమార్,జె.సురేందర్, హెచ్. వెంకట్‌రావు, జె. సాయికుమార్‌తోపాటు సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



### సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించిన స్కూల్ ఏడ్యుకేషన్ హైదరాబాద్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఎం. సోమిరెడ్డి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః"సూర్య" దిన పత్రిక నూతన సంవత్సరం క్యాలండర్‌ను మంగళవారం స్కూల్ ఏడ్యుకేషన్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ ఎం. సోమిరెడ్డి లాంఛనంగా తన కార్యాలయంలో సూర్య దినపత్రిక సిటీ స్టాఫ్ రిపోర్టర్ జి. శ్రీనివాస్‌జీతోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.జె.డి. ఎం. సోమిరెడ్డి మాట్లాడుతూ సూర్య దినపత్రిక బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారంలో ఎంతో కీలక పాత్రను పోషించిందని, పత్రికలు అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్నాయని ఆయన చెప్పారు.

## అఖిల భారత అరె కటిక సంఘం-అరె కటిక సంఘం కాటేదాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అఖిల భారత అరె కటిక సంఘం,అరె కటిక సంఘం కాటేదాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీని నిర్వహించారు.ఈ పోటీలో పలువురు మహిళలు,పిల్లలు ఎంతో ఉత్సాహంగా తమదైన శైలీలో అందరిని ఆశ్చర్యపరిచే విభిన్న రంగుల హరివిల్లుల ముగ్గులను ఎంతో సుందరంగా వేసి,అందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేశారు. ముగ్గుల పోటీల విజేతలకు ముఖ్య అతిధులు అయిన దక్షిణ భారత కమిటీ సభ్యులు మురారికార్ ప్రశాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు అండేకార్ శ్రీనివాస్, నాగేశ్వర్‌రావులు సర్టిఫికేట్లను అందజేసి, సంక్రాంతి పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హీరేకార్ నాగేశ్వర్,హీరేకార్ జ్ఞానేశ్వర్,రావులకార్ విద్యాసాగర్, నడకుడికార్ రాజేందర్, హీరేకార్ మహేందర్,శ్రీకాంత్, భాస్కర్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 13): మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.మంగళవారం ఓ ప్రకటనలో తెలుపుతూ.. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని రైతులు, పాడి పంటలతో తులతూగి ఆయా రంగాలలో వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు,సంస్కృతికి ప్రతీకని సంతోషం,శ్రేయస్సు తీసుకరావాలని కోరారు. పండుగ ప్రతి ఒక్కరి కుటుంబాలలో ఆనందం నింపాలని, సుఖ సంతోషాలతో నిండిన జీవితం గడపాలని ఆనయ ఆకాంక్షించారు.

## గృహాజ్యోతి కార్డులను లబ్దిదారులు తీసుకొవాలి

కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 13): గృహాజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను పొందుతున్న లబ్దిదారులు (వినియోగదారులు) గృహాజ్యోతి కార్డులను తీసుకోవాలని కొందుర్గు లైన్‌మెన్ రామలింగం తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం లైన్‌మెన్ రామలింగం ఇంటింటికి తిరిగి గృహాజ్యోతి కార్డులను వినియోగదారులకు అంద జేశారు. మిగిలిన వారు బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్యాలయానికి వచ్చి గృహాజ్యోతి కార్డులను తీసుకోవాలని ఆయన కోరారు.

### సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి : సర్పంచ్ తిరుగమల్ల సుమలతకృష్ణ

కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 13): సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగగా సంక్రాంతి పండుగ నిలుస్తుందని సర్పంచ్ తిర్గమల్ల సుమలతకృష్ణ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని కందుకూరు మండలం రాచులూరులో ముగ్గుల పోటీలు, కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...సంక్రాంతి అంటే రైతన్నలు తాము పండించిన పంట లక్ష్మిని ఇంటికి తీసుకవచ్చే పండుగ ని, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు,బోగిమంటలు రైతు ఇంట ఆనందం, ఇంటింట సంక్రాంతి వైభోగమని, పండుగను మహిళలు,యువకులు ఘనంగా నిర్వహిం చుకోవాలని కోరారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఉల్లాసంగా గడిపిన పూర్వవిద్యార్థులు



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 13)షాబాద్ మండల పరిధిలోని సర్దార్ నగర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు మంగళవారం సర్దార్ నగర్ ఓ ఫంక్షన్హాల్లో కలుసుకొని 40 సవంత్సరాల తరువాత తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు. చిన్న తనంలో ఏర్పడిన స్నేహబంధం ఎప్పటికి మరిచిపోనిది. విడదీయరానిదని గుర్తు చేసుకున్నారు. వ్యాపార, ఉద్యోగ, కుటుంబాల రిత్యా ఎక్కడెక్కడో స్థిరపడినవారు ఒక్క చోటికి రావడం ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ రోజు ఎంతో సంతోషంగా ఉందని పూర్వ విద్యార్థులు సందడిగా గడిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ. ప్రకటించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రిగార్కి కృతజ్ఞతలు-కొండూరు గంగాధర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికి, ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి.ఏ.ను ఇవ్వడం ఎంతో అభినందనీయమని,తమ కేంద్ర సంఘం తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గార్కి, రాష్ట్ర మంత్రివర్గానికి తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం తరపున సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రివద్ద అన్నదానం నిర్వహించిన డా.ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో మంగళవారం టిఎన్‌జివో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ పేరిట ప్రతి వారం క్యాన్సర్ ఆసుపత్రికివచ్చే రోగుల సహాయకులు,నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆకలితో ఉన్న వారిని ఆకలిని తీర్చేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, నగర అధ్యక్షులు కె. శ్రీకాంత్,కార్యదర్శి కె.శ్రీనివాస్, కె.ఆర్.రాజ్‌కుమార్,ఏ.వి.శ్రీధర్,ఖాదర్ బిన్ హసన్,శివకుమార్,ఉస్మాన్‌అలీ,రామకృష్ణ, వహీద్ తదితరులు పాల్గొన్నారు.